# ప్రజాపాలన

గురువారం,
అక్టోబర్ 25-2018
పేజీలు:8

## అమరావతి ఫ్లస్

కృష్ణా, గుంటూరు , ప్రకాశం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,విశాఖ,విజయనగరం,శ్రీకాకుళం,నెల్లూరు,కర్నూలు,కడప,చిత్తూరు,అనంతపురం


# ఏపీలో జనవరికల్లా 10 లక్షల ఇళ్లను నిర్మిస్తాం..

- ఇళ్ల నిర్మాణం శరవేగంగా సాగుతోంది
- కేంద్ర నిబంధనలు అడ్డంకిగా మారాయి
- ఎస్సీ,ఎస్టీలకు రూ.50 వేలు ఎక్కువ ఇస్తున్నాం



ఆంధ్రప్రదేశ్ లో సామాన్య, పేద ప్రజల కోసం చేపడుతున్న పక్కా ఇళ్ల నిర్మాణం శరవేగంగా సాగుతోందని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి కాల్వ శ్రీనివాసులు తెలిపారు. రాష్ట్రంలోని 13 లక్షల మంది నిరుపేదలకు ఇళ్లను అందజేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. దక్షిణ భారతంలో ఏపీలోనే ఎక్కువ ఇళ్లను నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో 13 లక్షల ఇళ్ల నిర్మాణానికి రూ.19,000 కోట్లు ఖర్చు అవుతుందని మంత్రి అన్నారు. ఈ రోజు విజయవాడలో పర్యటన సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడారు. దాదాపు 6.88 లక్షల పక్కా ఇళ్ల నిర్మాణం ఇప్పటికే పూర్తి కావొచ్చిందని కాల్వ శ్రీనివాసులు తెలిపారు. అయితే కేంద్రం పెట్టిన కఠిన నిబంధనల కారణంగా లబ్ధిదారుల ఎంపికలో ప్రతిబంధకాలు ఎదురవుతున్నాయని వెల్లడించారు. వచ్చే జనవరి నాటికి ప్రజలకు 10 లక్షల పక్కా ఇళ్లను అందజేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి పేర్కొన్నారు. మిగతావారితో పోల్చుకుంటే ఎస్సీ,ఎస్టీ సామాజికవర్గ ప్రజలకు ఇళ్ల నిర్మాణం కోసం రూ.50 వేలు అదనంగా ఇస్తున్నామని గుర్తుచేశారు. రాష్ట్రంలో పేదలకు ఇళ్ల నిర్మాణానికి కేంద్రం సహకరించడం లేదని ఆరోపించారు.

# డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలకు రంగం సిద్ధం

అమరావతి:రాష్ట్రంలో ఉపాధ్యాయ ఉద్యోగార్థులు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న డీఎస్సీ నోటిఫికేషన్ మరో 48 గంటల్లో విడుదల కానుంది. ఇప్పటికే అనేకసార్లు వాయిదా పడ్డ ఈ నోటిఫికేషన్ కు ఇప్పుడు అన్ని అడ్డంకులు తొలగిపోయినట్లు తెలిసింది. శుక్రవారం ఈ నోటిఫికేషన్ విడుదల చేసేందుకు విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. ఈ డిఎస్సీలో 7 వేల 500 పోస్టులను భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. జనవరిలో ఈ డీఎస్సీకి సంబంధించి రాతపరీక్షలు నిర్వహించేలా షెడ్యూల్ విడుదల చేయనున్నారు. నోటిఫికేషన్ విడుదలకు మళ్లీ ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఉపాధ్యాయ నియామకాలకు సంబంధించిన డిఎస్సీ-2018 నోటిఫికేషన్‌ను ప్రభుత్వం ఇప్పటికే మూడుసార్లు వాయిదా వేసింది. ముందుగా అనుకున్న ప్రకారం 15 రోజుల క్రిందటే డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల కావాల్సింది. అయితే పోస్టులు, తదితర అంశాలపై స్పష్టత రాలేదని విద్యాశాఖ అధికారులు చెప్పడంతో అలా మూడోసారి కూడా వాయిదా పడింది. తొలుత ప్రకటించిన షెడ్యూల్‌లో విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు 12,370 పోస్టులను భర్తీ చేయనున్నట్లు ప్రకటించారు. రెండోసారి ప్రకటించిన షెడ్యూల్‌లో వాటిని 10,351 పోస్టులుగా చూపించారు. మూడో సారి ప్రకటించిన షెడ్యూల్‌లో ఈ పోస్టులను 6,100కు కుదించారు. కానీ ఫైనల్ గా ఈ పోస్టుల సంఖ్య 7,500 వరకు ఉండొచ్చని తెలుస్తోంది. అయితే ఎస్జీటి పోస్టులకు బిఈడి అభ్యర్థులు కూడా అర్హులుగా పేర్కొంటూ ప్రభుత్వం ఇటీవలే ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి అజరుజైన్ ఇందుకు సంబంధించిన జీవో 66ను విడుదల చేయడం జరిగింది. ఎస్జిటి పోస్టులకు బిఈడి అభ్యర్థులు కూడా అర్హులేనంటూ ఎన్‌సిఈఆర్‌టి ఈ ఏడాది ఆగస్టు 23న గజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడంతో తదనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ సవరణ చేసింది.

# మోడీ సీబీఐని సొంత కంపెనీలా వాడుకుంటున్నారు

## కాంగ్రెస్ పార్టీ నాయకులు అలెగ్జాండర్ సుధాకర్



నరసరావుపేట, ప్రజాపాలన : కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటి నుంచి సీబీఐని తన సొంత కంపెనీలా వాడుకుంటున్నాడని నరసరావుపేట నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌ఛార్జి అలెగ్జాండర్ సుధాకర్ అన్నారు. పట్టణ పరిధిలోని బాపనయ్యనగర్‌లో బుధవారం ఇంటింటికీ కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ సైన్యానికి సంబంధించిన రాఫెల్ యుద్ధ విమానాలను అంబానీ గ్రూప్‌కు అప్పగించి దేశ ప్రజల సొమ్మును దోచుకుంటున్నాడన్నారు. మోడీని గద్దె దించి రాహుల్‌గాంధీని ప్రధానిని చేయాలన్నారు. బీజేపీ ప్రభుత్వం అనేక కుంభకోణాలలో ఇరుక్కుపోయిందని, కేంద్ర దర్యాప్తు సంస్థలను కూడా తన చుట్టూ తిప్పుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో సీబీఐని ఉపయోగించి రాజకీయపార్టీల నాయకులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. 2019 ఎన్నికల్లో ప్రజలందరూ గమనించి కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రైతులకు రుణమాఫీ జరగాలన్నా డ్వాక్రా మహిళలకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు సంక్షేమ పథకాలు అందాలన్నా, మరల ఇందిరమ్మ రాజ్యాన్ని చూడాలన్నా కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బక్కా జయపాల్, బక్కా బ్రహ్మయ్య, మైనార్టీ సెల్ నాయకులు ఎస్ఎం.బాషా, పట్టణ కాంగ్రెస్ నాయకులు సీదా కృష్ణారావు, మీడియా కో ఆర్డినేటర్ జిపి.రాజు, యువజన నాయకులు నాగేంద్రం, రహిమాన్, బీసీ సెల్ నాయకులు కాశయ్య, బత్తుల శ్రీనివాసరావు, ఎస్టీ సెల్ నాయకులు బిరుదు భాస్కరరావు, గర్నెపూడి శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# పవన్ నెత్తిన పాలు పోస్తున్న జగన్



హైదరాబాద్: వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి వైఖరి అర్థం కాకపోవడంతో ఆ పార్టీ నేతలు అయోమయానికి గురౌతున్నరనే వార్తలు వినిపిస్తున్నాయి. దీంతో ఏ రాజకీయ పార్టీలో లేని విచిత్ర పరిస్థితి వైసీపిలో ఏర్పడిందనే చర్చ జరుగుతోంది. పార్టీ అధినేత ఎవరని ఎప్పుడు ఎందుకు ఎక్కడ ఏ పదవుల్లో నియమిస్తారో, ఎందుకు వారిని తొలగిస్తారో తెలియని పరిస్థితులు నెలకొన్నాయని పార్టీ నేతల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. దీంతో ఎంతో కాలంగా పార్టీని నమ్ముకుని ఉన్నా చివరి నిమిషంలో న్యాయం జరుగుతుందా అంటే గ్యారెంటీ లేదనే సమాధానం వినిపిస్తోందట. దీంతో పార్టీ పుట్టి ముంచేలోపు మేల్కొని ఇతర పార్టీ పంచన చేరితే సీనియారికి గౌరవమన్నా దక్కుతుందని వైసీపిలో కొందరు నేతలు సమాలోచనలు చేస్తున్నట్టు తెలుస్తోంది. జగన్ తో ప్రయాణం ప్రమాదమే..! ప్రత్యామ్నాయం పవన్ కళ్యాణే..!! దీంతో కొందరు చోటామోటా నేతలు, కార్యకర్తలు మరో పార్టీవైపు చూస్తున్నారట. ఈ నేపథ్యంలో వీరందరికీ ప్రత్యామ్నాయంగా పవన్ కల్యాణ్ పార్టీ 'జనసేన'కనిపిస్తోందని తెలుస్తోంది.

## సామూహిక ఎలుకల నివారణ



ప్రజాపాలాన-బెల్లంకొండ: మండలంలోని నాగిరెడ్డి పాలెం గ్రామంలో సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి పాపాకూమారి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ సంచలకులు ఆమలకూమారి ముఖ్య అధితిగా హజరైయ్యారు.ఈ సందర్బంగా అమె మాట్లడూతు 1హెక్టారుకు బ్రోమోడయోలిన్ 10గ్రాములు చోప్పున 100 గ్రాములు విషపుఎర తయారికి 2 గ్రాములు బ్రోమోడయోలిన్ మందును 96 గ్రాముల నూకల 2గ్రాముల నూనె కలిపి ఒక్కోక్క సజీవ బొరియాకు 10 గ్రాముల చోప్పున విషపు ఎరను పోట్లల కట్టి బొరియల్లో వేయాలన్నారు.అలానే గ్రామంలో వరి పంట డెమో ప్లాంట్ ను సందర్శించారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయుకులు సీతరామిరెడ్డి యమ్పీటిసి కిచ్చారెడ్డి సర్పంచ్ ఎరుకలయ్య తదితరులు పాల్గోన్నారు.

## ప్రతిభ అవార్డులు సాధించిన ఎమ్.ఆర్.ఆర్:కళాశాల విద్యార్థులు



నందిగామ24అక్టోబర్.ప్రజాపాలన:నందిగామ పట్టణమునకు చెందిన ప్రతిభ ఎం ఆర్ ఆర్ కాలెజీ విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్ర తిభ అవార్డు పొందిన భూక్య వాసు నాయక్ మరియు షేక్ షబీరాలను అభినందించిన ఎ మ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య. యువత ఇంకా ఇలా ఎన్నో ఉన్నత స్థానాలు సాధిం చాలని ఎమ్మెల్యే విద్యార్థులకు చెప్పటం జ రిగినది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ పార్టీ అధ్యక్షుడు కొండూరు వెంకటరమణ, కో ఆప్షన్ ఏం ఏ ఖాజా, ప్రతిభ స్కూల్, ప్రతి భ ఎం ఆర్ ఆర్ కాలేజీ యాజమాన్యం, వి ద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నా రు.

## ఆస్ట్రేలియన్ ఓపెన్‌కు భారత బాల్ కిడ్‌లు...!

విజయవాడ : బాల్‌కిడ్ కార్యక్రమంలో భాగంగా ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో పాల్గొనేందుకు 10 మంది భారతీయ యువ టెన్నిస్ ఔత్సాహికులకు కియా మోటార్స్ ఇండియా అవకాశం కల్పిస్తోంది. దేశంలోని ఢిల్లీ, ముంబై, బెంగళూరు, కోల్‌కతా నగరాల్లో ప్రాంతీయ ఆడిషన్స్ నిర్వహిస్తుంది. 12 నుంచి 15 ఏళ్ల లోపు 100 మంది ఔత్సాహికులను ఎంపిక చేస్తారు. టెన్నిస్ స్టార్ మహేష్ భూపతి మెంటార్‌షిప్ వీరికి శిక్షణ ఇస్తారు. అనంతనం ఢిల్లీలో ఆస్ట్రేలియన్ ఓపెన్ అధికారులు పరిశీలించి 10 మందిని ఎంపిక చేస్తారు. ఎంట్రీ కోసం కియా మోటార్స్ ఇండియా మైక్రోసైట్‌ను ఓపెన్ చేసి రిజస్టర్ చేసుకోవచ్చు. ఈ సందర్భంగా కియా మోటార్స్ ఇండియా ఎండీ, సీఈవో కూక్యున్ షిమ్ మాట్లాడుతూ, భారత దేశంలో తమ సంస్థ టెన్నిస్‌ను ప్రోత్సహిస్తుందని, ఆస్ట్రేలియన్ ఓపెన్ బాల్ కిడ్స్ కార్యక్రమం కియా బ్రాండ్ అనుభవాలను సృష్టించేందుకు, యువ క్రీడాకారులకు అంతర్జాతీయ వేదికను అందిస్తుందన్నారు.

## అయ్యప్ప దీక్షా పుస్తక పంపిణి

వినుకొండ: స్దానిక బొసుబొమ్మ సెంటర్‌లోని శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో నూతనంగా అయ్యప్ప మాలధరణ చేస్తున్న అయ్యప్ప భక్తులకు జననీ ఫౌండేషన్ వ్యవస్దాపకులు, నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్ బొల్లా బ్రహ్మనాయుడు సహకారంతో ఆయన కుమారుడు బొల్లా గిరిబాబు అయ్యప్ప స్వామి దీక్షా సర్వస్వము పుస్తకావిష్కరణ చేసి పంపిణి చేశారు. పుస్తకం నందు భక్తీ గీతలు, శ్లోకాలు, దీక్ష నియమాలు తదితర అంశాలు ఉన్నట్లు గిరిబాబు తెలిపారు. కార్యక్రమంలో ఆదిరెడ్డి, శివ, రామారావు, అంజిరెడ్డి, వెంకటరెడ్డి, ఆచారి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# రైతుల గోడు పట్టని ప్రభుత్వం... అన్నాబత్తుల శ్రీనివాసరావు



జగ్గయ్యపేట-24అక్టోబర్18(ప్రజాపాలన):రాష్ట్రంలో రైతుల కష్టాలను తెలుగుదేశం ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జగ్గయ్యపేట మండల రైతు విభాగం అధ్యక్షులు అన్నాబత్తుల శ్రీనివాసరావు అన్నారు . బుధవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయవాడ పార్లమెంటరీ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను నివాసంలో మండల అధ్యక్షులు చిలుకూరి శ్రీనివాసరావు అధ్యక్షతన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు రైతులను పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. పత్తి, మిర్చి ,కంది,మినుములకు ప్రస్తుతం గిట్టుబాటు ధర కూడా రావడం లేదని అన్నారు.పత్తికి క్వింటాకు 5540 రూపాయలకు తగ్గకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, కనీసం పత్తికి క్వింటాకు 7 వేల రూపాయలు గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు.దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో రాష్ట్రంలో రైతులు సుఖసంతోషాలతో ఉన్నారని అన్నారు . వైఎస్ఆర్ హయాంలో క్వింటాకు కంది 8నుండి 9 వేల రూపాయలు మార్కెట్ ధర పలికిందని, మిర్చి 12 వేలు , పత్తి 6,500 రూపాయలు, మినుము ధర 10 వేల రూపాయలు ఉందని తెలిపారు.ప్రస్తుతం చంద్రబాబు నాలుగున్నర ఏళ్ళల్లో మద్దతు ధరల కంటే తక్కువగా రైతుల దగ్గరనుండి కొంటున్నారని అన్నారు . దళారీల వ్యవస్థ అధికంగా ఉండటంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ఎరువుల ధరలను అమాంతం పెంచేసి రైతుల నడ్డి విరుస్తుందని మండిపడ్డారు . డీఏపీ ధర 1200 ఉండాల్సింది,1330 రూపాయలకు చేరిందని దీనివలన కౌలురైతులు,మధ్యతరగతి రైతులు దిక్కుతోచని స్థితిలో పడుతున్నారని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతుల సమస్యలను పట్టించుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి సెల్ నాయకులు మాతంగి వెంకటేశ్వర్లు,మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు ఇరుగు రవీంద్ర,మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు సైదా నాయక్,మండల మహిళా అధ్యక్షురాలు చల్లా సుశీల,నాయకులు పూసాల పుల్లారావు,కుందవరపు సుబ్బారావు,కనగాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం-ఇంటింటా సౌభాగ్యం

దుగ్గిరాల అక్టోబర్ 24 ప్రజాపరిపాలన:-మండలంలోని రేవేంద్రపాడు,దేవరపల్లి,ఆగ్రహారం,చింతలపూడి,మోరంపూడి గ్రామాల్లో ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు నెమలికంటి ఆదెమ్మ ఆధ్వర్యంలో మండల గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్.సలీమ్,స్థానిక నేతలు,కార్యకర్తలతో ప్రచారాన్ని కొనసాగించారు.రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చేది కాంగ్రెస్ మాత్రమేనని,కేంద్రంలో కాంగ్రెస్ అధికారం లోకి వస్తే,ప్రధానిగా రాహుల్‌గాంధీ తొలి సంతకం హోదాపైనే చేస్తారంటూ ఇంటింటికీ తిరిగి కరపత్రాలను అందించారు.ఎ.వెంకటస్వామి,కుర్రి పున్నారావు,పఠాన్ సుభానీ,తదితరులు పాల్గొన్నారు.

2.అవసరం మేరకే నత్రజని ఎరువులు వేయాలి-ఏవో సయ్యద్ అక్తర్‌హుస్సేన్

దుగ్గిరాల అక్టోబర్ 24 ప్రజాపరిపాలన:-వ్యవసాయాధికారుల సూచనలతో వరిలో అవసరమైన మేరకు నత్రజని ఎరువులను వేసుకోవాలని మండల వ్యవసాయాధికారి సయ్యద్ అక్తర్‌హుస్సేన్ పేర్కొన్నారు.మండలంలోని పేరకలపూడి,చుక్కపల్లివారి గ్రామాలల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.గ్రామాల్లో వరి పొలాలను సందర్శించి,సుడిదోమ ఆశించిన పంటలను కాపాడుకునేందుకు అవసరమైన చర్యల గురించి వివరించారు.సుడిదోమ ఎక్కువగా ఉన్న పొలాల్లో ఎకరానికి 350 గ్రాముల చొప్పున ఎసిఫేట్ లేదా 120 గ్రామల పైమెట్రాజిన్ పిచికారీ చేయాలన్నారు.ఏఈవోలు బి.సౌజన్య,కట్టా రమేష్,ఎంపిఈవో ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

3.28న దుగ్గిరాల యార్డులో పలు కార్యక్రమాలు రానున్న మంత్రి,ఎంపీ,ఎమ్మెల్యే

దుగ్గిరాల అక్టోబర్ 24 ప్రజాపరిపాలన:-మార్కెట్ యార్డులో ఈనెల 28న కోల్డ్ స్టోరెజి నిర్మాణానికి శంకుస్థాపన, పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంబోత్సవం చేయనున్నట్లు చైర్మన్ కేసంనేని శ్రీధర్ మంగళవారం తెలిపారు.మంత్రి నక్కా ఆనంద్‌బాబు యార్డులోని పసుపు నాణ్యతా పరీక్షా కేంద్రం (ఎసెస్సింగ్ ల్యాబ్)ను ప్రారంభించనున్నారని,కొత్త యార్డు ఆవరణలో కోల్డ్‌స్టోరేజి నిర్మాణం పనులకు ఎంపీ గల్లా జయదేవ్ శంకుస్థాపన,సీసీ రోడ్డును తెనలాలి శాసనసభ్యుడు ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రారంభించనున్నారని తెలిపారు.యార్డు ఆవరణ,పరిసరాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.

# పోరాటాలకు అండగా ఉంటాం



వినుకొండ : కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ను కోర్టు ప్రముఖ న్యాయవాది సిహెచ్.ఎల్.ఎన్.మూర్తి ఆవిష్కరించారు. కుల నిర్మూలన పోరాట సమితి 20 ఏళ్ళ రాష్ట్ర మహాసభలు ఈ నెల 28,29 తేదిలలో గుంటూరు పట్టణంలోని ఎపి ఎన్‌జివోజె కళ్యాణ మండపంలో జరగనున్నట్లు రాష్ట్ర కార్యదర్శి కె.కృష్ణ తెలిపారు. దీనికి సంబంధించిన ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ 1998లో విజయవాడలో మొదటి రాష్ట్ర మహాసభలు జరుపుకున్న కుల నిర్మూల పోరాట సమితి 20 ఏళ్ళుగా దళిత,పీడిద కులాల ప్రజల పక్షాన నిలబడి నిజాయితీగా రాజీలేని పోరాటాలు చేసిందన్నారు. లక్షల కోట్లు విలువ చేసే ఈదేశ ఖనిజ సంపద, సహజ వనరులను సామ్రాజ్యవాదులకు దోచిపెడుతున్న ఈ దేశ దళారీ పాలక వర్గాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఆదీవాసిలకు అండగా నిలిచిందన్నారు. సముద్ర తీరప్రాంత ప్రజలు చేస్తున్న జీవన్మరణ పోరాటాలకు అండగా నిలబడిందన్నారు. పీడిత కులాల ప్రజలను విభజించి పాలించే అగ్రకుల భూస్వామ్య పాలకవర్గ శక్తులకు వ్యతిరేకంగా పీడిత ప్రజలను సంఘటితం చేసేందుకు కృషి చేస్తుందన్నారు. 30 ఏళ్ళుగా త్రాగునీటి కోసం, సాగునీటి కోసం దొమ్మర్లగొంది ప్రాజెక్ట్ కోసం పోరాడుతున్న రైతాంగ పోరాటాలను సంఘటితం చేసి ప్రాజెక్ట్ నిర్మాణం జరిగేంత వరకు వారికి అండగా నిలిచేందుకు భవిష్యత్ ప్రణాళిక సిద్ధం చేసుకుంటుందన్నారు. కులనిర్మూలన పోరాట సమితి 20 ఏళ్ళ పని విధానాన్ని సమీక్షించుకొని అంకితభావంతో త్యాగాలకు సిద్ధపడే నాయకత్వాన్ని ప్రజలకు అందించే లక్ష్యంతో జరిగే 20 ఏళ్ళ మహాసభలను జయప్రదం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కందుకూరి నాగమ్మ, కుమ్మరిగుంట మరియమ్మ, కందుకూరి మరియమ్మ, రామకృష్ణలు పాల్గొన్నారు.

# విద్యార్ధికి ప్రత్యే అభినందనలు

వినుకొండ: స్దానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్ధి పి. సిద్దయ్య ఎపిసిఎం కప్‌లో అండర్-19 ఆల్ ఇండియా బేస్‌బాల్‌లో స్వర్ణపతకం, సాఫ్ట్ బాల్‌లో రజత పతకం సాధించినట్లు ప్రిన్సిపాల్ ప్రభాకర్ రావు తెలిపారు. పోటీలలో ప్రతిభ కనబరిచి జాతీయ స్దాయి పోటీలకు ఎంపికైన విద్యార్ధిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రతిభ కనబరిచిన సిద్దయ్యను కళాశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు.



# వాళ్లకు అదే స్వర్గం



అదో చిన్న ఐలాండ్. కరెంటు లేదు. మూడు వారాల కొకసారి తాగు నీరొస్తుంది. మరో చోటుకెళ్లాలంటే పడవ ఎక్కాల్సిందే! ఇన్ని సమస్యలున్నా అక్కడి ప్రజలు ఆ దీవిని స్వర్గంలా భావిస్తుంటారు. వాళ్లు ఆ ఐలాండ్‌లో ఎందుకు ఉంటున్నారు? అది ఎక్కడుంది?

కొలంబియాలోని సాన్ బెర్నడోకు సమీపంలో శాంతాక్రజ్ డెల్ ఐసోలెట్ అని చిన్న ఐలాండ్ ఉంటుంది. రెండున్నర ఎకరాల విస్తీర్ణంలో ఉండే ఈ ఐలాండ్‌లో 1200 మంది జనాభా నివసిస్తున్నారు. ఈ ఐలాండ్‌లో తాగు నీరు లేదు. డ్రైనేజీ వ్యవస్థ లేదు. విద్యుత్ లేదు. జనరేటర్ సహాయంతో రోజూ ఐదు గంటలు విద్యుత్ సరఫరా అవుతుంది. మూడు వారాలకొకసారి కొలంబియా నేవీ మంచి నీటిని తెచ్చి ఇచ్చి వెళుతుంటారు. 150 ఏళ్ల క్రితం కొంత మంది జాలరులు చేపలు పట్టడానికి ఈ ప్రాంతానికి వచ్చారట. ఇంటికి వెళ్లడం ఆలస్యం కావడంతో ఆ రాత్రి అక్కడే పడుకున్నారట. వాతావరణం ప్రశాంతంగా ఉండటం, దోమలు లేకపోవడం, మంచి నిద్ర పట్టడంతో అక్కడే శాశ్వతంగా షెల్టర్ ఏర్పాటు చేసుకున్నారట. ప్రస్తుతం ఈ ఐలాండ్‌లో 90 ఇళ్లున్నాయి. షాపులు, రెస్టారెంట్లు, స్కూల్ కూడా ఉన్నాయి.

ఇక్కడి ప్రజల వృత్తి చేపలు పట్టడం. కొంతమంది మాత్రం సమీపంలోని ఐలాండ్‌లలో ఉన్న హోటల్స్, రిసార్టుల్లో పనిచేస్తున్నారు. ఈ ఐలాండ్‌ను చూడటానికి వచ్చే పర్యాటకుల సంఖ్య కూడా ఎక్కువే.

ఈ ఐలాండ్‌లో నేరాలు అసలు లేవు. ఇంటికి ఎప్పుడూ లాక్ చేయరు. పిల్లలు చాలా డిసిప్లిన్‌గా ఉంటారు. స్కూల్లో అల్లరి చేయకుండా టీచర్ చెప్పినట్టు నడుచుకుంటారు. ప్రతిరోజూ సాయంత్రం 7 గంటలకు జనరేటర్ ఆన్ చేస్తారు. రాత్రి 12 గంటల వరకు కరెంట్ సరఫరా ఉంటుంది. ఈ సమయంలో టీవీ చూస్తారు. సదుపాయాలు లేకపోయినా ప్రశాంత వాతావరణం ఉండటంతో ఐలాండ్‌ను స్వర్గంలా భావిస్తుంటారు.

# కథ

## నూకాలయ్య ఆస్తి



నరసాపురంలో నూకాలయ్య అనే ధనవంతుడు ఉండేవాడు. ఇప్పుడైతే ధనవంతుడేగానీ ఒకప్పుడు తిండి, బట్టకు కూడా తల్లడిల్లిన నిరుపేద నూకాలయ్య అని వూరంతా చెప్పుకుంటుంటారు.

నూకాలయ్య ఒక్కగానొక్క కొడుకు సంజీవను పట్నంలో తన పిన్ని దగ్గరుంచి మంచిగా చదివించాడు. అసలే తల్లిలేని పిల్లాడిపై పేదరికం ప్రభావం పడకుండా చూశాడు.

పెద్ద చదువులు చదివిన సంజీవకు ఆశించినట్లే మంచి ఉద్యోగం వచ్చింది. మంచి సంబంధం కుదిరి పెళ్లి అయ్యింది.

నూకాలయ్య సంతోషపడ్డాడు. వృద్ధాప్యంలో కొడుకు వద్ద శేష జీవితం గడపాలని నిశ్చయించుకున్నాడు. వూరు వాళ్లూ అందుకు సంతోషించారు. వాళ్ల సహకారంతో కొడుకు ఇంటికి చేరాడు నూకాలయ్య.

సంజీవ సంబరపడ్డాడు. కోడలు ధనవంతుల బిడ్డ అయినా ఎంతో అణకువతో సేవలు చేయడంతో నూకాలయ్య మురిసిపోయాడు. కానీ కొన్ని రోజులకే అతడి ఆనందం ఆవిరైంది. సంజీవ పైసంపాదనకు లొంగి లంచగొండిగా మారుతుండటం అతడిని కలవరపరిచింది.

ఆందోళనతో కొడుకును వారించబోయాడు. ఆ మాటల్ని తేలిగ్గా కొట్టిపారేశాడు సంజీవ. 'ఈ రోజుల్లో ఇవన్నీ మామూలే. దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలి. లేకపోతే అది మన చేతకానితనమే అవుతుంది. అయినా నువ్వు ఒకప్పుడు కూటికి గతిలేని నిరుపేదవటగా. ఇంత డబ్బు ఏ అడ్డదారీ తొక్కకుండానే వచ్చిందా? ఏ చక్ర వడ్డీలకో తిప్పే ఉంటావుగా' అంటూ ఎదురు దాడి చేశాడు.

ఇక ఆ ఇంట తిండి తనకు వంటపట్టక, ఆ నీడన నిశ్చింతగా నిద్రరాక సతమతమయ్యాడు నూకాలయ్య. తన పల్లెకు తిరుగుముఖం పట్టాడు.

పోతూపోతూ 'ఇదిగో, నా ఆస్తి వివరం పెట్టెలో ఉంది. నీ భర్తకు ఇవ్వుతల్లీ!' అని చెప్పి కోడలు వారిస్తున్నా ఆగకుండా వెళ్లిపోయాడు.

సాయంత్రం భార్య ఇచ్చిన పెట్టెను మెరిసే కళ్లతో ఆత్రంగా లాక్కున్నాడు సంజీవ. తెరిచి చూసి తెల్ల ముఖం వేశాడు. అందులో మాసి చిరుగులు పట్టిన గుడ్డటోపీ ఉంది. తండ్రి దస్తూరితో ఒక లేఖా ఉంది.

"బాబూ నా మిత్రుడిచ్చిన ఈ టోపీ పసికందువైన నీపై కప్పి ఎండా, వానల నుంచి కాచుకుంటూ పట్నం తీసుకెళ్లి నిన్ను మా పిన్నికిచ్చాను. నీకు ఆకలి తెలీకుండా చెయ్యాలనే నా ఆనాటి ఆరాటానికి సాక్షి ఈ టోపీ. ఎర్రటి ఎండలో నేను బీడుభూమి దున్నినప్పుడు ఈ టోపీ నన్ను వేడి నుంచి కాపాడింది. తలలో కారే చెమట్లను తుడిచింది. నిజాయితీతో నేను పండించిన పంట డబ్బును ఈ టోపీయే సంతృప్తిగా మోసింది. ఎంతో శారీరక కష్టం తర్వాత నేను తృప్తిగా తినే తిండి, నిశ్చింతగా పోయిన నిద్రకి, నా ప్రశాంత జీవితానికి సాక్షి ఈ టోపీయే. దీన్ని నా ఆస్తిగా నా మనవలకివ్వు. తప్పు చేయనప్పుడు నిర్భయంగా కలిగే కమ్మని నిద్రను జీవితమంతా ఎరిగి ఉన్న తాతగా నన్ను పరిచయం చెయ్యి"

ఈ లేఖ చదివిన సంజీవ కళ్లు కన్నీటితో తడిసిపోయాయి. స్వతహాగా మంచివాడైనా అతడిలో కలిగిన కనువిప్పు, తర్వాత అతడిలో వచ్చిన మార్పు తండ్రితోపాటు భార్యనూ సంతోషపెట్టింది.

### దారి కనుక్కోండి



### రంగులు వేయండి



# చిన్ని

## ఆకు కాని ఆకునై!



**హాయ్ నేస్తాలూ! బాగున్నారా! నన్ను చూసి ఏదో ఆకు మన పేజీలో కొచ్చినట్లుందే అనుకుంటున్నారా? అయితే మీరు పప్పులో కాలేసినట్లే. ఎందుకంటే నాది ఆకు తీరేగానీ నేను మాత్రం ఆకును కాను. సముద్రాల్లో బతికే స్లగ్ అనే ఓ జీవిని. పేరేమో ఎలీసియా క్లోరోటికా. 'నువ్వు స్లగ్‌వి అయితే మరి ఆకు తీరు అంటావేంటి?' అనే అనుమానం మీకు రావచ్చుగాక. అవన్నీ చెప్పేందుకేగా ఇలా వచ్చా.**

నీళ్లలో నన్ను ఎవరైనా చూస్తే మందపాటి ఆకేదో తేలియాడు తోందనుకుంటారు. చూడ్డానికి గుమ్మడిపాదు ఆకులాగే ఉంటా. ఆ ఆకులో ఇలా నరాలు తేలినట్లు గీతలు గీతలు కనిపిస్తాయి కదా. నా ఒంటి మీదా అలాంటి గీతలుంటాయి మరి. అంతవరకైతే ఫర్వాలేదు. నాలో అంతకు మించిన ప్రత్యేకతలున్నాయ్.

– నేను సూర్యుడి వెలుతురు నుంచి శక్తిని పొందుతాను. అందుకోసం కిరణజన్య సంయోగ క్రియ జరుపుతాను. చెట్లు, మొక్కలు ఈ ప్రక్రియ జరుపుతాయని అందరికీ తెలుసు. మరి నాలాంటి జీవి ఇది జరుపుతుందంటే వింతే కదా.

– చెట్ల ఆకుల్లో పత్రహరితం ఉంటుంది కాబట్టి అవి ఈ ప్రక్రియను జరుపుతాయి. మరి నేనెలా జరుపుతాననుకుంటున్నారు? వాటిలోలాగే నాలోనూ పత్రహరితం ఉంటుంది. అయితే నాకదేం స్వతహాగా రాలేదు. దాని కోసం నేను చాలా కష్టపడతా. దొంగతనం చేసేస్తా.

– ఎలాగంటే. సముద్రంలో ఓ రకమైన నాచు ఉంటుంది(ఆల్గే). దాన్ని పట్టుకున్నట్టే పట్టుకుని దానిలోని పత్ర హరితాన్నంతా స్ట్రావేసి లాగినట్టు లోపలికి పీల్చేసుకుంటా.

– అది నా బొజ్జలోకెళ్లి అరిగిపోతుందనుకుంటున్నారేమో. దాన్ని నా కణాల్లో దాచుకునే వీలుంది నాకు.

– అలా పత్రహరితాన్ని ఎక్కువ లాగేసుకుని నేను పచ్చగా మారిపోతా. అప్పుడు సూర్యకాంతి నాపై పడేలా చూసుకుని శక్తిని సంపాదించుకుంటా.

– కొంతకాలంగాని నాపై సూర్యకాంతి పడలేదనుకోండి నీరసపడిపోతా. ఎండ పడకపోతే ఆకులు పాలిపోయినట్లే నేనూ పాలిపోతా. నాలో డీఎన్ఏ కూడా ఇందుకు అనుగుణంగానే ఉంటుంది. ఒక రకంగా చెప్పాలంటే పత్రహరితమే నా ఆహారం. సూర్యకాంతే నాకు శక్తినిచ్చేది. ఇప్పటికైనా అర్థమయ్యిందా నా గొప్పతనం ఏంటో. సరే ఇక నా కిరణజన్య సంయోగ క్రియకు వేళయ్యింది. వెళ్తొస్తా. బైబై.

# బీజేపీని సాగనంపేకాలం దగ్గర పడింది

- రాఫెల్ కుంభకోణం దృష్టి మరల్చేందుకే దేశవ్యాప్తంగా అలజడులు
- అగ్రిగోల్డ్ సమస్య రాజకీయం చేస్తే కోర్టు ధిక్కారమవుతుంది..
- ఉక్కు ఏర్పాటు కేంద్రమే చేయాలి..
- సీమలో హై కోర్ట్ బెంచ్ ఇవ్వడానికి సిద్ధం..
- వైసీపీ- జనసేన తెలంగాణాలో ఎందుకు పోటీ చేయడంలేదు..



విజయవాడ: అగ్రిగోల్డ్ సమస్య ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉంది న్యాయవ్యవస్థపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నమ్మకంతో ఉన్నారు అగ్రిగోల్డ్ బాధితులకు ఎటువంటి పరిస్థితుల్లో అన్యాయం జరగనివ్వరు బీజేపీ నాయకులు రాజకీయం చేయాలనుకుంటే కోర్టుధిక్కారమే అవుతుంది బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ జేబులో జగన్ ఫోటో పెట్టుకొని బీజేపీకి పనిచేయడం మానుకోవాలి ఉక్కు ఏర్పాటు కేంద్రం పరిధిలో ఉంది బీజేపీకి ఇవ్వాలని చిత్తశుద్ధి ఉంటే ఈపాటికి ఇచ్చేయాలి దొంగనే దొంగా దొంగా అన్న చందాన బీజేపీ ప్రవర్తించడం హాస్యాస్పదం ఎంపీ సీఎం రమేష్ దీక్ష చేసిన రోజునే కేంద్రం ఉక్కు ఏర్పాటు చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వమే సొంతంగా నిర్మించాలని తీర్మానించారు అదే మాటను ఇప్పుడు మీ మాటగా చెప్పుకోవడం సిగ్గుచేటు బీజేపీ నాయకులారా నాటకాలు ఆపి కేంద్రం పై ఒత్తిడి తీసుకురండి మీ వెంట మేముంటాం వెనుకబడిన జిల్లాల అభివ ృద్ధి కి ఇచ్చిన 300కోట్లు వెనక్కుతీసుకుంది వెనక్కు తెప్పించండి వాస్తవానికి 4 ఏళ్లగా ఆంధ్రప్రదేశ్ కు రావాల్సినవి ఏమి ఇవ్వకుండా రాజకీయ కుట్రతో సీమ బీజేపీ నాయకులు రాయలసీమ తీర్మానం చేయడం దుర్మార్గం విభజించే బుద్ధి బీజేపీది మీ ఆటలు ఇక్కడ సాగవు ఆంధ్రప్రదేశ్లో ఉన్న అధికార పక్ష ప్రతిపక్ష నేతలు రాయలసీమ బిడ్డలే వారి పరిధిలో సీమకు ఎం చేయాలో అవి చేస్తారు అనవసరంగా రాజకీయ కుట్రలకు తెరతీయకండి దేశ ప్రజలు బీజేపీకి గుణపాఠం చెప్పే రోజులు దగ్గరపడ్డాయి శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం రాజధాని ఒక ప్రాంతంలో ఉంటే హై కోర్టు ఒక ప్రాంతంలో ఉండాలని ఆనాటి పరిస్థితుల ద ృష్ట్యా ఒప్పందం చేసుకున్నది వాస్తవమే అప్పట్లో రాక పోకలకు కమ్యూనికేషన్కు సాధ్యం ఉండేది కాదు దూర ప్రాంతంలో ఉంటే అన్యాయం జరుగుతుందని అభిప్రాయం తో ఒప్పందం జరిగిఉండొచ్చుగాక

ఇప్పుడు అన్ని విధాలుగా అన్ని సమయాల్లో ఎక్కడికయినా గంటలో చేరుకొనే సౌలభ్యం క్షణాల్లో సమాచారం అందుకునే సాంకేతిక ఉంది పరిపాలనా సౌలభ్యం కోసం ఒకేచోట కేంద్రీక ృతం కావాలని రాజధాని ప్రాంతంలోనే హైకోర్టు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్ష ఆదిశగా ప్రపంచం అమరావతి వైపు చూసేలా క ృషి చేస్తున్నారు సీమ లో పరిస్థితులను బట్టి హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని సుముఖంగా ఉన్నారు జగన్ పవన్ లకు నిజంగా రాజకీయాల్లో ఆసక్తి ఉంటే తెలంగాణలో ఎందుకు పోటీ చేయడం లేదు బీజేపీ తో కుమ్మకై టీడీపీని ఓడించాలని కుట్ర రాజకీయాలకు పాలపడుతున్నారు రాఫెల్ కుంభకోణం ద ృష్టి మరల్చడానికి దేశవ్యాప్తంగా ఐటి దాడులు కేరళలో అయ్యప్ప దేవాలయ దర్శనంలో ఉన్న కట్టుబాట్లను తుంచే ప్రయత్నం చేస్తూ అలజడులు స ృష్టిస్తుంది ప్రజలు గమనిస్తున్నారు బీజేపీని సాగనంపేకాలం దగ్గరపడింది

## ఎన్టీఆర్ నగర్‌లో ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేయాలి

### ఉపాధ్యాయ సమస్యలను తక్షణ పరిష్కారం చేయాలి
### ఎస్ టి యు ఉపాధ్యాయ సంఘ నాయకులు డిమాండ్

చిలకలూరిపేట: (ప్రజా పాలన) ప్రధాన మంత్రి ఆవాస యోజన పథకం కింద పేదలకు పక్కా గ ృహాలు ప్రభుత్వం 52 ఎకరాలలో నిర్మింప చేస్తుంది. దానినీ ఎన్టీఆర్ నగర్ గా నామా కారణం చేశారు. అదే ప్రాంతంలో పాఠశాలను ఏర్పాటు చేయాలని ఎస్ టి యు ఉపాధ్యాయ సంఘ నాయకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు తక్షణమే కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు కామన్ సీనియార్టీ లిస్టు ఆధారంగా జూనియర్ గా పనిచేస్తున్న ఏడు పాఠశాలలకు సీనియర్ ఉపాధ్యాయులను ప్రధాన ఉపాధ్యాయులుగా నియమించాలని తెలిపారు. రేషన్ లై జేషన్ పేరుతో తమ కార్యాలయం ఇచ్చిన అసంబద్ధ నియామకాలను సరి చేయాలని తెలిపారు. జి.పి. ఎఫ్ ఆకౌంట్స్ ప్రారంభించడానికి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయుల అంగీకారం మేరకు హై స్కూల్ను డిప్యూటీ చేయాలి. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు అంకమ్మరావు, బాలు నాయక్,పోటు శ్రీనివాసరావు, కొరివి అనిల్ కుమార్,ఇంకొల్లు అంకమ్మరావు,అక్కయ్య, కోటేశ్వరరావు, వేంకట స్వామి, ఏడుకొండలు, శివరామక ృష్ణ తదితర ఉపాధ్యాయులు ఉన్నారు.

## రాష్ట్రంలో తిరిగే అర్హత ప్రతిపక్షనాయకులకు లేదు- సాధినేని యామిని



విజయవాడ:రాష్ట్రంలో తిరిగే అర్హత ప్రతిపక్షనాయకులకు లేదని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సాధినేని యామిని ఘాటు వ్యాఖ్యలు చేసారు.బుధవారం టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ లోటు బడ్జెట్ లో ఉన్నా రాష్ట్రాన్ని చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకొని వెళు తున్నారన్నారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి చేయవలసిన సహాయం చేయడం లేదని, రాష్ట్రంపై రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు.చంద్రబాబుని డిమోడలైజ్ చేయాలని బిజెపి నాయకులు ప్రయత్నం చేస్తున్నారు అని,రాష్ట్రంలో జనసేన, వైసీపీ పార్టీ అండతో రాష్ట్రానికి, చంద్రబాబుని ఇబ్బందులు పెట్టాలని కేంద్రంలో నాయకులు చూస్తున్నారన్నారు.ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు రైతలకు అన్యాయం చేసారని ఆరోపణలు గుప్పిస్తున్నారని రాష్ట్ర అభివ ృద్ధిని అడ్డుకోవాలని జనసేన, వైసీపీ, బిజెపి నాయకులు ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు.రాష్ట్రానికి రావాలిసిన హక్కులు గురించి అడిగితే వారు అగ్రిగోల్డ్, రైతలకు, డ్వాక్రా మహిళలకు అన్యాయం చేస్తున్నారు అని మాట్లాడుతుండటం అవివేకమన్నారు.పవన్ కళ్యాణ్ గవర్నర్ నరసింహన్ ని కలసి తిట్లీ తుపాన్ నష్టంపై లెటర్ ఇచ్చారని, అదే లెటర్ కేంద్రానికి మోడీకి ఇవ్వవచ్చు కదా అని చురకలు అంటిచారు. అలాగే గతంలో రాష్ట్రానికి రావాల్సిన నిధులు కోసం ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ పెట్టి 75 వేల కోట్ల రూపాయలు రావాలని చెప్పి దానిపై ఎందుకు నీలదీయడం లేదు అని ప్రశ్నించారు.రాష్ట్ర బీజేపీ నాయకులు క ృష్ణ, గోదావరి నది నీళ్లు త్రాగుతున్నారా, లేక నర్మదా, సబర్మతి నీరు త్రాగుతున్నారా అని ప్రశ్నిస్తున్నామన్నారు.

మీకు రాష్ట్రంలో తిరిగే అర్హత లేదని, మీరు చేసే కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.మీరు రాష్ట్రంలో ఉన్న పారిశ్రామిక వేత్తలను దాడులు పేరుతో భయపెడుతున్నారు అని, రాష్ట్ర అభివ ృద్ధి జరగడం మీకు ఇష్టం లేదు అని, హైకోర్టు ఆదేశాలు మేరకు పంచాయతీ ఎన్నికలు జరపడానికి మాకు అభ్యంతరం లేదు అని, చంద్రబాబు కూడా పంచాయతీ ఎన్నికలకు వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నారు అని తేల్చిచెప్పారు.కాకపోతే రిజర్వేషన్ గురించి క్లారటీ వస్తే ఎన్నికలు నిర్వహించడానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదన్నారు. జీవిఎల్ రాష్ట్రంలో ప్రతి డిపార్ట్మెంట్ లో అవినీతి జరుగుతుందని ఆరోపణలు చేస్తున్నారని, అలా అయితే కేంద్రమే బెస్ట్ పెర్ఫార్మన్స్ రాష్ట్రం క్రింద అనేక అవార్డులు రాష్ట్రానికి ఎందుకు ప్రకటిస్తుంది అని ప్రశ్నించారు.మీరు దీనిపై ప్రజలకు సమాధానం చెప్పాలని అన్ని సూటి ప్రశ్నలు లెవనెత్తారు.

## చంద్రబాబును మరల ముఖ్యమంత్రిగా చేయడమే నా ధ్యేయం : నరేంద్ర వర్మ



బాపట్ల(ప్రజాపాలన):చంద్రబాబును మరల ముఖ్యమంత్రిగా చేయడమే నా ధ్యేయమని వేగేశన ఫౌండేషన్ చైర్మన్, బాపట్ల నియోజికవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు వేగేశన నరేంద్ర వర్మ పేర్కొన్నారు.ఆయన మాట్లాడుతూ బాపట్ల మండలంఅడివిపంచాయితీ ,దానవాయిపేటలోగ్రామపలకరింపు - ప్రతిఇంటికితెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిని సందర్శించి తెలుగుదేశ ప్రభుత్వం చేస్తున్న అభివ ృద్ధి కార్యక్రమాలు, ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను వారికి వివరిస్తూ ,ప్రతి మహిళ కు ఒక చేతి సంచితో పాటు చీర, జాకెట్, తెలుగుదేశ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, అభివ ృద్ధి కార్యక్రమాల బ్రోచర్ ను అందచేస్తున్నామన్నారు. ఈఅభివ ృద్ధి అంటే చంద్రబాబు, చంద్రబాబు అంటే అభివ ృద్ధి అని, వచ్చేది మరల మనప్రభుత్వమేనన్నారు.సంక్షేమ పథకాలు కొనసాగాలంటే 2019లోముఖ్యమంత్రిచంద్రబాబు ను తిరిగి అధికారంలోకి రావడానికి మనమంతా క ృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగాగ్రావ ుములోనిప్ర జలు,మహిలు ఆయనను సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వేగేశన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



ప్రజాపాలన న్యూస్ కురిచేడు :మండల కేంద్రమైన కురిచేడులోని రైల్వే స్టేషన్ రోడ్‌లో వాల్మీకి జయంతి సందర్భంగా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా వాల్మీకి మహర్షి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ఆయనకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తదనతరం ఆయన వ్రాసిన రామాయణ గాథను గురించి ఆయన రామాయణ గాథకు చేసిన ప్రచారం గురించి ఆయన జీవిత గాథ గురించి భక్తులు భక్తి శ్రద్ధలతో పూజారి వివరించిన విశేషాలను విని తరించారు. సాయంత్రం భక్తుల దర్శనార్థం వాల్మీకి మహర్షి చిత్రపటానికి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.

# 2019లో అభ్యర్థులెవరు ?

ఎస్.కె.యం. బాషా- కందుకూరు ఇన్‌ఛార్జి

## కందుకూరును పరిపాలించిన ప్రజాప్రతినిధులు

కందుకూరు, – ప్రజాపాలన : కందుకూరు, కనిగిరి, కొండెపి, యర్రకొండపాళెం నియోజకవర్గాలలో కందుకూరు, కనిగిరి, కొండెపి, యర్రకొండపాళెం నియోజకవర్గాల్లో రాష్ట్ర రాజకీయాలకు పుట్టినిల్లుగా తయారైంది. ఆయా అసెంబ్లీలు భవిష్యత్తులో నాయకులు ఎవరో ఏ పార్టీ తరపున ఎవరు ఎన్నికల బరిలో నిలుస్తారో నేటికీ ఆ నియోజకవర్గాల్లోని నాయకులకు అంతుపట్టని విషయం. కందుకూరు అసెంబ్లీ స్థానానికి పోతులకు పోటీగా కొందరు ప్రయత్నాల్లో ఉన్నారు. దివి శివరాం ప్రసాద్, నూకసాని బాలాజీ తదితరులు టి.డి.పి. టిక్కెట్టు రేసులో ఉన్నారు. అంతేకాకుండా రాష్ట్ర పార్టీ కార్యాలయంలోనూ లాబీయింగు చేస్తూ ఉన్నారు. మరోవైపు పార్టీ నిర్వహించే సర్వేల్లోనూ తమకు అనుకూలంగా ఉండేలా చేసుకుంటున్నారు. పేర్లు పరిశీలనలోకి చేరేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఆయా నియోజకవర్గాల్లో మాత్రం ఎన్నికల వేడి పెరుగుతోంది. నేతల మధ్య ప్రచ్ఛన్నయుద్ధం మొదలైంది. అందరూ పైకి కలసినట్లే ఉన్నా లోపల మాత్రం గ్రూపుల పోరు తగ్గలేదు. ఇప్పటికకే ప్రతిపక్షం నుంచి ఎమ్మెల్యేలను తీసుకున్న నియోజకవర్గాల్లో పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలిసిందే. ఇటీవలి వరకు ఇన్‌ఛార్జిలుగా ఉన్న నేతలు మౌనంగా ఉన్నారు. ఇప్పుడు అందరూ టిక్కెట్ల కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. ప్రస్తుతం కందుకూరు శాసనసభ్యులు పోతుల రామారావు కూడా తిరిగి టి.డి.పి. టిక్కెట్టు దక్కించుకునేందుకు పావులు కదుపుతున్నారు. ఇదిలా ఉండగా ప్రకాశం జిల్లా టంగుటూరు గ్రామ నివాసులు స్వర్గీయ పోతుల చెంచయ్య తనయుడు ప్రముఖ పారిశ్రామికవేత్త పోతుల రామారావు మృదుబాషి, సౌమ్ముడు, కాంగ్రెస్ పార్టీలో అనేక పదవులను చేపట్టారు. ఇందిర కాంగ్రెస్ పార్టీ తరపున కొండెపి నియోజకవర్గంపై పోటీచేసి పలుమార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. కొండెపి అసెంబ్లీ ఎస్.సి. రిజర్వేషన్ కావడంతో 2104 ఎన్నికల్లో వై.ఎస్.ఆర్. పార్టీ తరపున కందుకూరు నియోజకవర్గంపై పోటీచేసి దివి శివరాంపై పోతుల 3800 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు. అనంతరం 2016లో టి.డి.పి.లోకి పోతుల రామారావు జంప్ అయి సైకిల్ ఎక్కేశారు. స్వర్గీయ దివి కొండయ్య చౌదరి తనయుడు డాక్టర్ దివి శివరాం ప్రభుత్వ డాక్టర్‌గా ఉద్యోగం చేస్తూ ఉన్నారు. టి.డి.పి. పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్.టి.రామారావు హయాంలో పార్టీలో చేరారు. 1985 ఎన్నికల్లో కందుకూరు అసెంబ్లీ స్థానానికి పోటీచేసి గెలుపొందారు. 2014లో దివి ఓటమి చవిచూశారు. కరుణడి చావుకు సవాలక్ష అన్నట్లు శివరాం ఓటమికి గుడ్లూరు మండలంలోని టి.డి.పి. నాయకులే కారణం. ముఖ్యంగా మండల కేంద్రమైన నాయకులు వ్యవహరించిన తీరువల్ల పార్టీ ప్రజల ఆదరణ కోల్పోయి పరాజయం పొందారు. అగ్రవర్ణాల నాయకత్వంలో పొరపాట్లు, నిర్లక్ష్యంతోపాటు జన్మభూమి కమిటీలు వ్యవహరించిన తీరువల్ల కందుకూరు నియోజకవర్గంలో టి.డి.పి.పార్టీ బలహీనపడింది. కందుకూరు మున్సిపాల్టీ పరిధిలోని అన్ని వార్డుల్లోని ఓటర్ల ఆదరాభిమానాలు కోల్పోయింది. అంతేకాకుండా పోతుల అభ్యర్థిత్వంపై ముస్లిం సామాజిక వర్గంతోపాటు షెడ్యూల్డు కులాలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. 2019లో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో పోతుల గెలుపుపై రాజకీయ విశ్లేషకులు పరిశీలిస్తూ ఉన్నారు. మానుగుంట, పోతుల మధ్య గట్టిపోటీ ఉంటుందని చెబుతున్నారు. 2014లో జరిగిన ఎన్నికల్లో వాగ్ధానాలు గుప్పించారు. సోమశిల జలాలు రాళ్లపాడు ప్రాజెక్టుకు తరలించే విషయంలో ఎన్నికల వాగ్ధానాలు నీటిమీద బుడగలుగా మిగిలిపోయాయి. సోమశిల కాలువ పనులు నత్తనడకన నడుస్తూ ఉండటంతో ఈ ప్రాంతంలోని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల వాగ్ధానాల్లో మాదిగలకు రిజర్వేషన్ కేటాయింపులు చేస్తానని చెప్పారు. ఇప్పటి వరకు ఆ వైపు ప్రయత్నాలు చేయకపోవడంతో షెడ్యూలు కులాలు ముఖ్యంగా మాదిగలు పార్టీకి దూరమయ్యే పరిస్థితులు ఉన్నాయని ఎం.ఆర్.పి.ఎస్. నాయకులు స్పష్టంగా చెబుతున్నారు. గుడ్లూరు, లింగసముద్రం, ఉలవపాడు మండలాల్లో సామాజిక వర్గాల ఓట్లు అధికశాతం ఉన్నాయి. ఆ పార్టీ అభ్యర్థికి ఆ ఓట్లు వేయరని కొందరు మేధావులు చెబుతున్నారు. రెడ్డి, కమ్మ, చౌదరి ఓట్లు తక్కువగానే ఉన్నాయని, వై.ఎస్.ఆర్.సి.పి. మానుగంట అభ్యర్థిత్వాన్ని బలపరుస్తున్నారు. ప్రస్తుతం మానుగుంట మహిధర్‌రెడ్డి వై.ఎస్.ఆర్. పార్టీలో చేరడంతో షెడ్యూల్డు కులాలతోపాటు సామాజిక వర్గాల ఓటర్లు ఆయనవైపు మొగ్గుచూపుతున్నారు. మానుగుంట అనుచరులు, నాయకులు కందుకూరు పరిధిలో అన్ని వార్డుల్లో ఇంటింటికి తిరుగుతూ జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలు గురించి వివరిస్తున్నారు. ఇదిలాఉండగా స్వర్గీయ న్లమోత చెంచురామానాయుడు , దివి కొండయ్య తదితరులు కందుకూరు నియోజకవర్గంను పరిపాలించారు. అనంతరం ఆదినారాయణరెడ్డి తనయుడు మానుగుంట మహిధర్‌రెడ్డి, ఇందిరా కాంగ్రెస్ దివి శివరాం, టి.డి.పి. గుత్తా వెంకట సుబ్బయ్య, టి.డి.పి. ఓటరు శెట్టి కొండయ్య, న్యాయవాది మానుగుంట మహిధర్‌రెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. అప్పటిలో ఓటరు శెట్టి మద్దతుదారులు శివరామ్‌ను బలపరచడంతో గెలుపు సులభతరమైంది. దివి శివరాం వద్ద ఓటరుశెట్టి కొంత సొమ్ము తీసుకున్నట్లు అప్పటిలో ప్రచారం జరిగింది. అందువలన మానుగుంట ఓటమిపాలు అయ్యారు. స్వర్గీయ దివి శంకరయ్య కమ్యూనిస్టు పార్టీ తరపున కందుకూరు నియోజకవర్గం నుండి పోటీచేసి గెలుపొందారు. 2014లో జరిగిన ఎన్నికల్లో సి.పి.ఐ. పార్టీ తరపున రిటైర్డ్ ఉపాధ్యాయులు మాలకొండయ్య పోటీచేశారు. సుమారు 300 పై చిలుకు ఓట్లు పోలయ్యాయి. 2019లో జరుగనున్న ఎన్నికల్లో వామపక్ష పార్టీలు ప్రాంతీయ పార్టీల సహకారం కోసం పాటుపడుతున్నాయి. మొత్తంమీద ఎంతో చరిత్ర ఉన్న జాతీయ పార్టీలు ప్రస్తుతం ఉనికి కోసం పాట్లుపడుతున్నారు. ప్రకాశం జిల్లా ఆవిర్భావం నుంచి వామపక్షాలు సి.పి.ఐ., సి.పి.ఐ.(ఎం) పార్టీలు కాంగ్రెస్‌పార్టీకి ధీటుగా నిలిచి ఎన్నికల్లో పోటీచేశాయి. అదేవిధంగా స్వర్గీయ సూరా పాపిరెడ్డి సి.పి.ఐ (ఎం) గురుస్వామిరెడ్డి సి.పి.ఐ. తరపున కనిగిరి నియోజకవర్గంపై పోటీచేసి గెలుపొందారు. ఆ పార్టీ తరపున విజయం సాధించిన కమ్యూనిస్టులు, మహానేతలు ఎందరో వారు నమ్ముకున్న సిద్ధాంతాలకు కట్టుబమడి స్వార్ధ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఏ ప్రజలైతే పరిపాలించే అవకాశం ఇచ్చారో ఆ ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పంతోనే నిత్యం పనిచేసేవారు. ఏనాడూ ఆర్భాటాలకు పోకుండా సేవే లక్ష్యంగా ప్రజల మధ్య ఉంటూ ప్రతినిత్యం ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం కృషిచేయడం జరిగింది. తమ పదవీకాలంలో చేసిన అభివృద్ధి పనులు భావి తరాలకు సైతం ఆదర్శంగా ఉండాలన్న లక్ష్యంతోనే పనిచేశారు. రాను రాను వామపక్ష పార్టీలు వేరేదారి పట్టడం, ఎవరి జెండా అజెండా వారిదే తమ పార్టీ గొప్పదంటూ గొప్పలు చెప్పుకుంటూ స్వతంత్రంగా పోటీచేసే శక్తి, స్థాయి లేకపోవడంతో 1985 తెలుగుదేశం పార్టీ, కాంగ్రెస్ పార్టీలతో పొత్తులు పెట్టుకుని, ఒకటో రెండో స్థానాలకు పోటచేసి ఒక్కటైనా గెలిస్తే చాలన్న భావనతో పనిచేశారు. అలా ఆ రెండు పార్టీల వైఖరి రానురాను ప్రజలు విస్మరిస్తూ వచ్చారు. మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో వచ్చే సవాల్లను ఎదుర్కొనలేక తాము బతికి ఉన్నామని చెప్పుకోవడానికి ఏమోకానీ వామపక్ష పార్టీలు ప్రజా ఉద్యమాల్లో దగ్గరవుతున్నాయి. ఎన్నికల సమయంలో చెరోదారిలో నడుస్తూ ప్రాంతీయ పార్టీలకు కొమ్ముకాస్తూ వారు కేటాయించే సీట్లు కోసం పాకులాడుతున్నాయి. 2019లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు జనసేన పార్టీతో పొత్తు కుదుర్చుకునేందుకు ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాన్‌తో మంతనాలు జరుపుతున్నట్లు సమాచారం. వామపక్షాల ప్రజా ప్రతినిధులు అటు తెలంగాణ, ఇటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని శాసనసభల్లో ప్రాతినిద్యం వహించేవారు లేరు. వామపక్షాలు ( కమ్యూనిస్టు) తెలంగాణ ఏర్పాటు వాదాన్ని బలపర్చటం వలన రెండు రాష్ట్రాల్లో ఆ పార్టీలు కనుమరుగయ్యాయి. దీంతో జనసేన పార్టీతో పొత్తుతో అసెంబ్లీలో అడుగుపెట్టాలన్న ఉద్దేశంతో అధిష్ఠాన వర్గం సలహామేరకు టి.డి.పి.తో పొత్తు పెట్టుకునేందుకు తహ తహలాడుతుంది. ఇదిలా ఉండగా 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున అభ్యర్థులుగా పోటీచేసి పరాభవం పొందారు. అందువలన టి.డి.పి.తో పొత్తు పెట్టుకుని 2019లో అసెంబ్లీలో అడుగుపెట్టేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తుంది. అలాగే టి.డి.పి.తో పొత్తు పెట్టుకునేందుకు రాష్ట్ర అధిస్థానవర్గం పావులు కదుపుతున్నప్పటికీ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో చెరొకదారి అన్నట్లు వ్యవహరిస్తూ టి.డి.పి.తో పొత్తును వ్యతిరేకిస్తూ వై.ఎస్.ఆర్.పార్టీకి మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. అందులో భాగంగానే జిల్లా కాంగ్రెస్ పార్టీలో సైతం ఇప్పటికే కేంద్ర మాజీమంత్రి పనబాక లక్ష్మి నాయకత్వంలో నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలతో సమావేశాలు ఏర్పాటుచేసి పార్టీ పటిష్ఠతకు తీసుకుంటున్న చర్యలపై సమీక్షిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా పదేపదే జిల్లాల్లో పర్యటిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం అయ్యేందుకు తీసుకుంటున్న చర్యలకన్నా పత్రికా ప్రకటనలకే ప్రాధాన్యత నిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీతో పొత్తు ఉంటే కాంగ్రెస్‌కు కేటాయించే తక్కువ స్థానాల్లో తనకు సీటు దక్కించుకునేందుకు ఆ వైపు దృష్టి పెట్టినట్లు సమాచారం. ఒకవేళ టి.డి.పి.తో పొత్తులేకపోతే వై.ఎస్.ఆర్. పార్టీలో చేరి ఆ పార్టీ తరపున పోటీ చేసేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. మొత్తంమీద జిల్లా కాంగ్రెస్ పార్టీలో ఉన్న నేతలు కేవలం వారి ఉనికిని కాపాడేందుకు స్థాయి ఉన్న నాయకులు మాత్రం పార్టీని బలోపేతం చేసేందుకు పాటుపడుతున్నారు. ఒకవేళ టి.డి.పి.తో పొత్తు ఉంటే జిల్లాలోని కొందరు వ్యాపారవేత్తలతోపాటు సీనియర్ నాయకులు పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నారు. 2019లో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున స్వయంగా పోటీచేసే పరిస్థితి జిల్లాలో కనిపించే దాఖలాలు లేవు. ఇకపోతే భారతీయ జనతాపార్టీ (బి.జె.పి)కేంద్రంలో అధికారంలో ఉంది. 2014 ఎన్నికల్లో టి..డి.పి.తో పొత్తు పెట్టుకున్నందువలన కొన్ని అసెంబ్లీ స్థానాలను కైవశం చేసుకుని 2019లో మరింత బలమైన శక్తిగా ఎదగడమే కాకుండా ఆ పార్టీ ఉనికిని కాపాడుకోవాలంటే ప్రాంతీయ పార్టీల మద్దతు అవసరం. అందకోసం ప్రత్యక్షంగా ప్రాంతీయ పార్టీల మద్దతు అవసరం. అందుకోసం ప్రత్యేకంగాను, పరోక్షంగాను వై.ఎస్.ఆర్.సి.పితో పొత్తు పెట్టుకుని జిల్లాలోని కొన్ని స్థానాల్లో పోటీచేసి గెలవాలన్న తపనతో ఆ పార్టీ ఉందని తెలుస్తోంది. మొత్తంమీద ప్రాంతీయ పార్టీలకు ఆసరా కల్పించాల్సిన జాతీయ పార్టీలు చివరకు ఉనికిని కాపాడుకునేందుకు ప్రాంతీయ పార్టీల కోసం తహతహలాడుతున్నాయి.

## ఐక్యంగా కలిసి పోరాడి సాధించుకోవాలి



త్రిపురాంతకం:అక్టోబరు24(ప్రజాపాలన)త్రిపురాంతకం మండలంలోని గృహాలు లేని పేదలందరూ ఏకమై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భూపోరాట కమిటీ గా ఎర్పాటు చేయటం జరిగింది. ఈ కమిటీ ముఖ్య అతిథిగా హైద్వ జిల్లా మహిళా సంఘం నాయకురాలు కె.కళావతి మాట్లాడుతూ పేదలందరూ ఐక్యంగా ఉండి ఇంటి స్థలాల కోసం పోరాటం చేయాలని, సోదర భావంతో సాదించుకోవలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదెమ్మ, అంకారావు, సుబ్బులు,తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి విద్యార్థులకు ఆర్థిక సాయం అందించిన సిఐ

సత్తెనపల్లి,ప్రజాపాలన: జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన కృష్ణవేణి విద్యార్థులు శ్రీవిద్య,చంద్రికలకు సత్తెనపల్లి పట్టణ సిఐ శరత్ బాబు ప్రోత్సాహక నగదును అందించారు.బుధవారం స్థానిక సిఐ కార్యాలయంలో జరిగిన సుప్రజ్ఞ స్టీల్స్ యజమాని అందించిన 10వేల ఆర్థిక సాయాన్ని సిఐ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ బాలికలు జాతీయ స్థాయిలలో పోటీ చేసేందుకు ఎంపిక కావటం అభినందనీయమన్నారు.అన్ని రంగాలలోనూ మహిళలు ఎదగాల్సిన అవసరం ఉ?దన్నారు.



జాతీయ స్థాయిలో సత్తెనపల్లికి మంచిపేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షింఆరు.

## కంచికచర్లలో నవరత్నాల కార్యక్రమం



కంచికచర్ల అక్టోబర్ 24 (ప్రజాపాలన) వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మో హన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు పథకాల తో ప్రతి పేద కుటుంబాల వారికి మేలు జరు గుతుందని నందిగామ నియోజకవర్గ వైఎ స్సార్సీపీ సమన్వయకర్త మొండితోక జగ న్మోహనరావు పేర్కొన్నారు కంచికచర్ల పట్ట ణంలో పట్టణ పార్టీ అధ్యక్షులు వేమా సురే ష్ బాబు ఆధ్వర్యంలో రావాలి జగన్ కావా లి జగన్ కార్యక్రమం బుధవారం ఇంద్ర కాల నీ జంగాల కాలనీ లలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా నవరత్నాలు గురిం చి ప్రజలకు మొండితోక జగన్మోహనరావు వి వరించారు తెలుగుదేశం ప్రభుత్వపాలనలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి పార్టీని గెలిపించాలని ఆ యన కోరారు ఈ కార్యక్రమంలో కాలవ. పె ద్దబాబు, రాయల. నరసింహారావు, మన్నెం. శ్రీనివాసరావు,శేషం.అనిల్ కుమార్, వేల్పు ల. శ్రీనివాస రావు, చల్ల. శ్రీనివాసరావు, వే ముల. గురవయ్య, తమ్మిశెట్టి. వెంకటేశ్వర రావు, షేక్. సైదా, బిసి నాయకుడు పరిటా ల. శ్రీనివాసరావు, చంటి, వేమా.వెం కటేశ్వర రావు, వేమా.నరేష్, ఎర్రంశెట్టి. బాలయ్య, బు చ్చిబాబు, బండి. జానకిరామయ్య, మార్తా. శ్రీనివాసరావు, బండి. మల్లికార్జున రావు,మా గంటి. అబ్బాయి, నెమలిపురి. గాంధీ, చిం తా రవీంద్ర పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేఎన్‌పీఎస్ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

నరసరావుపేట, ప్రజాపాలన : కులలల నిర్మూలన పోరాట సమితి 20 సంవత్సరాలు గడిచిన సందర్భంగా బుధవారం ఎన్‌జీఓ హోమ్‌లో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేఎన్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కె.కృష్ణ మాట్లాడుతూ కేఎన్‌పీఎస్ స్థాపించి 20 సంవత్సరాలు గడిచిందని, దళిత పీడిత కులాల ప్రజలను ఐక్యం చేస్తూ సంఘటిత పోరాటాలకు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. దళితులపై, క్రైస్తవులపై, ఆదిమవాసులపై, ముస్లిం మైనార్టీలపై హిందూ మతోన్మాద దాడులకు, అత్యాచార, హత్యాకాండలకు వ్యతిరేకంగా మేథావులను కూడగట్టి హిందూ మతోన్మాద వ్యతిరేక వేదికను ఏర్పాటు చేశామన్నారు. దేశ ప్రజలపై చేస్తున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక దోపిడీలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతులను చేస్తోంది కేఎన్‌పీఎస్ అని అన్నారు. ఈ నెల 28, 29 తేదీలలో గుంటూరులోని ఎన్‌జీఓ కళ్యాణమండపంలో కేఎన్‌పీఎస్ 20 ఏళ్ళ మహాసభ జరుగుతుందని, సభను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జి.చిన్నప్రసాద్, ముంతా రమణయ్య, సాంబశివరావు, మోహన్‌రావు, శివయ్య, షేక్ మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

### జర్నలిస్టుల బృందం పై దాడిచేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి : ఐజేయూ, ఏపీయూడబ్ల్యూజే

విజయవాడ:మోజో టీవీ బ ృందం పై జరిగిన దాడిని ఐజేయూ , ఏపీయూడబ్ల్యూజే కృష్ణా అర్బన్ తీవ్రంగా ఖండిస్తూ జర్నలిస్టులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేసారు. ఈ దాడి సంఘటన తెలిసిన వెంటనే ఐజేయూ ఉపాధ్యక్షులు అంబటి ఆంజనేయులు, ఏపీయూడబ్ల్యూజే నేతలు అధ్యక్ష , కార్యదర్శులు చావారవి కొండా రాజేశ్వరరావు విజయవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు నిమ్మరాజు చలపతిరావు, ఆర్ వసంత్ తీవ్రంగా ఖండించారు. విజయవాడలోని లెనిన్ సెంటర్ కి న్యూస్ కవరేజ్ నిమిత్తము వెళ్లిన శివబ ృందం జరిగిన సంఘటన పట్ల విచారం వ్యక్తం చేస్తూ దాడి జరిపిన వారిని గుర్తించి వారిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సీపీకి నివేదపత్రం అందించారు.

## అగ్రికల్చర్ భవనం శంకుస్థాపన కార్యక్రమం



విట్టలవానిపాలెం(ప్రజాపాలన): మండలంలోని అగ్రికల్చర్ భవనం శంకుస్థాపన కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు భవనం నిర్మాణమునకు ప్రభుత్వం నుండి 10 లక్షల రూపాయలు గ్రాండ్ శాంక్షన్ చేసినట్టు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారిని ఉయ్యూరి లోకేశ్వరి, ఎమ్మార్వో చిన్నం సుధారాణి ఎం డి ఓ మేరి కమలమ్మ విద్యుత్ శాఖ అధికారి పెరుగు శ్రీనివాసరావు మరియు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోకరాజు శ్రీధర్ వర్మ ,ఎంపీపీ వెంకట సులోచన,రాయపూడి నాగమల్లేశ్వరరావు ,గ్రామ ప్రజలు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ముస్లింల ఆత్మగౌరవ సభ పేరుతో

# ముస్లిం సమాజాన్ని విచ్ఛిన్నం చేయకండి

## ముస్లిం సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముక్తార్ అలీ



విజయవాడ:ముస్లింల ఆత్మగౌరవ సభ పేరుతో ముస్లిం సమాజాన్ని విచ్ఛిన్నం చేయకండంటూ ముస్లిం సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముక్తార అలి ఒక ప్రకటనలో తెలిపారు.నవంబరు 2 న ముస్లిం హక్కుల పోరాట సమితి తలపెట్టిన ముస్లింల ఆత్మ గౌరవ సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ముస్లిములను విచ్ఛిన్నం చేయటానికి ఇటువంటి ఆత్మ గౌరవ సభను ఏర్పాటు చేస్తున్నారన్నారు. ముస్లింల ఆత్మగౌరవ సభ అంటూ అటు అధికార పార్టీ ఇటు ప్రతిపక్ష పార్టీలు ముస్లిం ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ లు ఇతర ముస్లిం మేధావులను, ముఖ్యంగా స్థానిక ఎమ్మెల్యేను కూడా విస్మరించి వారిని పిలువకుండా కేవలం వారికి కావలసిన వారిని మాత్రమే సభను ఆహ్వానించి సభను జరిపించాలను కోవటం చాలా బాధాకరమన్నారు. వీరు చేసే ఇటువంటి చిల్లర రాజకీయాల పట్ల ముస్లిం సమాజం తలదించుకోవాల్సి వస్తుందని ఆంధ్రప్రదేశ్ మొత్తం మీద ముస్లిం జనాభా లక్షలలో ఉంటే కేవలం ఒక్క కృష్ణా జిల్లాలోనే రెండున్నర లక్షల మంది ముస్లిం జనాభా ఉంటే ముస్లింల ఆత్మ గౌరవ సభ కేవలం 300 ల మందికి సరిపోయే ఒక చిన్న హాల్ బుక్ చేసి ఏ విధంగా ముస్లింల ఆత్మ గౌరవ సభ ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారో ముస్లిం సమాజానికి తెలియజేయాలని ప్రశ్నించారు. ఇటువంటి వారి పట్ల ముస్లిం సమాజం ప్రశ్నార్థకంగా మారుతుందని, కేవలం డబ్బు సంపాదించటం కోసమే ఈ కార్యక్రమాన్ని తలపెట్టినట్లు తెలుస్తుందని ఒక వేళ డబ్బు సంపాదించే ఉద్దేశమే ఉంటే చెప్పాలని ముస్లిం సమాజం తలా కాస్త చందాలు వేసుకుని ఇస్తారని అంతేగానీ ఇలా ముస్లిం ఆత్మ గౌరవ సభల పేరుతో ముస్లిం సమాజాన్ని విచ్ఛిన్నం చేయటం మానుకోవాలని హితవు పలికారు . ముస్లిం సమాజం పేరు చెప్పుకుని ఎవరి దగ్గర ఎంత వసూలు చేస్తున్నారో ముస్లిం సమాజానికి తెలియపర్చాలని డిమాండ్ చేశారు. ఎలక్షన్ దగ్గర పడటంతో ముస్లిం సమాజాన్ని తాకట్టు పెట్టి కలెక్షన్ చేసే దుశ్చర్యలు మానుకోవాలని హితవు పలికారు. ముస్లిం సమాజం ఇప్పటికైనా అప్రమత్తమవ్వాలని తెలియజేశారు . ఇది ముస్లింల ఆత్మ గౌరవ సభ కాదని ముస్లింల ఆత్మక్షోభ సభ అని తెలియజేశారు.

# విద్యార్థులు వృత్తి నైపుణ్యాలు పెంచుకోవాలి

## ఎన్ఈసీ కార్యదర్శి రమేష్




నరసరావుపేట, ప్రజాపాలన : విద్యార్థులు వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకోవాలని, భవిష్యత్తులో స్థిరపడే విధంగా ఉంటుందని ఎన్ఈసీ కళాశాల కార్యదర్శి మిట్టపల్లి రమేష్ అన్నారు. బుధవారం కళాశాలలో నరసరావుపేట ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యుటికల్ సైన్స్ (నిప్స్) కళాశాలలో హెల్త్‌కేర్ సాఫ్ట్‌వేర్ క్లినెరెక్స్ అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ ట్రైచీ ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి చెందిన డాక్టర్ రామ్ మణిదీప్ మాట్లాడుతూ ఔషధ రంగంలో ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానం శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జేఎన్.సురేష్‌కుమార్ మాట్లాడుతూ ఫార్మడి విద్యార్థులు వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకొనేందుకు క్లినెరెక్స్ సాఫ్ట్‌వేర్ పలు విధాలుగా ఉపయోగపడుతుందని వివరించారు. కోర్సు పూర్తి చేసుకున్న విద్యార్థుల ఉద్యోగ కల్పనకు క్లినెరెక్స్ ఎంతగానో సహకరిస్తుందన్నారు. విద్యార్థులు అప్పుడే ఉద్యోగ భద్రతతో పాటు ఉన్నతస్థితికి చేరుకుంటారన్నారు. అనంతరం విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సోదాహరణంగా సమాధానాలు చెప్పారు. ఫార్మా డి విద్యార్థులకు భవిష్యత్తులో స్థిరపడేందుకు అవసరమైన సదుపాయాలు, సదస్సులు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మెగా గ్యాస్ పైపులైన్ల పనులు అడ్డుకుని ఆందోళన




గన్నవరం (ప్రజాపాలన) : అక్టోబర్ 24 నివాసాల మధ్య గ్యాస్ పైపులు అమర్చి ప్రజల ప్రాణాలతోచెలగాటం ఆడొద్దంటూ స్థానిక దళితవాడ ప్రజలు ఆందోళనకు చేపట్టారు.ఇంటింటికి వంట గ్యాస్ అందించే క్రమంలో ఓ ప్రవేట్ ప్రముఖ గ్యాస్ సంస్థ యాజమాన్యం గన్నవరం మండల వ్యాప్తంగా గ్యాస్ పైపు లైన్లు భూమిలో అమర్చుతున్నారు.నివాసాల మధ్య పైపులు వెయ్య వద్దని రానున్న కాలంలో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని,పైపులు వెయ్యకుండా పనులను అడ్డుకుని ఆందోళన చేపట్టారు. కొన్ని రోజుల క్రితం కూడా పైపులు అమర్చేందుకు తవ్విన గోతిలో పడి ఇరుక్కుపోయి ఒక వ్యక్తి గాయాలపాలైన సంఘటన లేకపోలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఇటీవల కొంత కాలం క్రితం కాకినాడ లో ఇదే తరహాలో నివాసాల మధ్య పైపులు లీకై మంటలు చెలరేగాయని అలాంటి సంఘటనలు పునరావ ృతం జరుగకూడదని ఆందోళన చేపట్టామన్నారు.నిత్యం పనులు జరుతుండగా స్థానికులు పనులను అడ్డుకోవడం జరుగుతుండటంతో ఇరువర్గాల మధ్య నిత్యం వాగ్వివాదాలు జరుగున్నాయి.గ్రామంలో నివాసాల బయట పైపులైన్ల ను అమర్చుకోవాలని, ఇప్పటికైనా పనులు విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ఆందోళన లో స్థానికులు రాజశేఖర్, తిరివీధి దినేష్,ఇందుపల్లి చంటి,కనాగల కిషోర్, మోటుపల్లి చిన్ని,తిరివీధి రాజా,ఇందుపల్లి,పొలిమేర శ్రీకాంత్, తిరివీధి శశికాంత్,తిరివీధి పవన్,లలిత కుమారి,మహిళలు, తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును వినియోగించుకోండి: చైర్మన్ రామస్వామి

సత్తెనపల్లి,ప్రజాపాలన: 18 సంవత్సరాలు నిండిన పౌరులందరు ఓటు హక్కు నమోదు చేసుకుని బాధ్యతగా వినియోగించుకోవాలని మున్సిపల్ చైర్మన్ యెల్లినేడి రామస్వామి అన్నారు.బుధవారం పట్టణంలోని అమరావతి బస్ స్టాప్ వద్ద పట్టణ పార్టీ అధ్యక్షుడు చౌటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉచిత ఓటు హకు నమోదు శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ రామస్వామి ప్రారంభించి ప్రసంగిస్తూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కే వజ్రాయుధమన్నారు.రానున్న ఎన్నికల్లో అభివ ృద్ధి చేయగలిగే వారిని మీరు సమర్థిస్తు ఓటు వేయాలని ఆయన కోరారు.పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో ఓటు నమోదు,పరిశీలన,ఇతర చేర్పులకు అవకాశం ఉందన్నారు.నేటి వరకు నమోదు చోసుకోని యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.కార్యక్రమంలో నందం కబ్బయ్య, బత్తుల చంద్రశేఖర్,యక్కల,నోముల వెంకట రమణ,దేవతి ప్రసాద్,జింకా లోకేశ్వరరావు,యక్కల సుబ్బారావు తదితరులున్నారు.

వైకాపా ఆధ్వర్యంలో రెండవ రోజు కొనసాగిన శిబిరం

తాలుకా సెంటర్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓటు హక్కు నమోదు శిబిరం రెండో రోజు కొనసాగింది.ఓటు హక్కు నమోదుపై స్థానికులకు అవగాహన కల్పిస్తూ ధరఖాస్తులు స్వీకరిస్తున్నారు.గ్రామాల నుండి,పట్టణంలోని వార్డుల నుండి వచ్చే పౌరులకు ఓటు హక్కు నమోదుపై వివరిస్తున్నారు.వార్డుల వారీగా 18 సంవత్సరాలు నిండిన పార్టీకి అనుకూల?ంగా ఉన్న యువకుల సమాచారాన్ని సేకరించి వారి ఓట్లను నమోదు చేస్తున్నారు.ప్రధాన సెంటర్లో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి పట్టణవాసుల నుంచి స్పందన లభిస్తుంది.

# బూచేపల్లికి లైన్ క్లియర్ పోటీకి సిద్ధం??



దర్శి: ప్రకాశం జిల్లా వైసీపీలో ఇన్చార్జి ల నీమకం లో ఒక కొలిక్కి రావడంలేదు అందులో దర్శి నియోజకవర్గం ఒకటి గత ఎన్నికలలో దర్శి నుంచి బూచేపల్లి శివప్రసాదరెడ్డి పోటీ చేశారు ఈసారి పోటీ చేసేందుకు ఆయన తొలుత నిరాకరించారు కుటుంబ కారణాలు ఇతర సమస్యల వల్ల తాను పోటీ చేయలేనని నేరుగా జగన్ కే చెప్పారు దీనితో దర్శి నియోజకవర్గం లో పాదయాత్ర సమయంలో బాదం మాధవరెడ్డి జగన్ నియమించడం జరిగింది కానీ మాధవ రెడ్డి ఇటీవల పార్టీకి దూరంగా ఉండటం జరిగింది తనకు రాజకీయాలు సెట్ అవ్వవు అనుకున్న బాదం మాధవరెడ్డి ఇప్పుడు బెంగుళూరులో బిజినెస్ లు చూసుకుంటున్నారు అయినప్పటికీ దర్శి నియోజక వర్గంలో ఆయనకు వ్యతిరేకంగా వ్యతిరేకంగా నే ఉంది అయితే ఇటీవల ప్రకాశం జిల్లా ఇన్చార్జి లతో జగన్ సమావేశమయ్యారు ఈ సమావేశానికి హాజరు కాలేదు దీనితో మరొకరికి బాధ్యతలు అప్పగించే పనిలో ఉన్నారు అయితే మళ్లీ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి రివర్స్ అవుతున్నట్టు సమాచారం నియోజకవర్గంలో కార్యకర్తలంతా బూచేపల్లి అయితేనే బాగుంటుందని బూచేపల్లి అయితేనే దర్శి నియోజకవర్గం గెలుస్తుందని దర్శి నుంచి బూచేపల్లి శివప్రసాదరెడ్డి పోటీ చేస్తే తిరుగుండదని పార్టీ శ్రేణులు అనుకుంటున్నారు అయితే ఇటీవల జరిగిన కార్యక్రమాన్ని బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి చూస్తున్నారని సమాచారం బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి పోటీకి సిద్ధపడితే టిక్కెట్ ఇచ్చే అందుకు కూడా అధిష్టానానికి ఎలాంటి అభ్యంతరాలు లేవని అధిష్టానం చెబుతుంది..ముఖ్యంగా దర్శి నియోజకవర్గంలో జగన్ ప్రత్యేకంగా ఒక రహస్య సర్వే కూడా చేయించారు, ఆ సర్వే లో దర్శి లో బూచేపల్లి. శివప్రసాద్ రెడ్డి అయితేనే గెలుస్తారని వచ్చింది అదికాక మంత్రి శిద్దాను ఆర్థికంగా ఎదుర్కోవాలన్న బూచేపల్లి. శివప్రసాద్ రెడ్డి అయితే బాగుంటుంది అని మెజారిటీ ప్రజలు కోరుకోవడం జరిగింది దీంతో జగన్ మళ్ళీ శివప్రసాద్ రెడ్డి తో మాట్లాడి పోటీ కి దింపుతాడాని సమాచారం.బూచేపల్లి. శివప్రసాద్ రెడ్డి మాత్రం తన తండ్రి అనారోగ్యంతో వున్నాడు కనుక ఆయనకు ఆపరేషన్ పూర్తయితే పోటీ చేయాలని ఆలోచిస్తున్నట్లు వినికిడి.

## విద్యాశాఖాధికారి కి మధ్యాహ్న భోజన కార్మికుల వినతి పత్రం



త్రిపురాంతకం:అక్టోబరు24(ప్రజాపాలన)మండలంలోని స్థానిక విద్యాశాఖాధికారి కార్యాలయం ముందు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నా మధ్యాహ్న భోజన పథకం కార్మికుల ధర్నా త్రిపురాంతకం మండలం లో కూడా జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో హైద్వ జిల్లా మహిళా సంఘం నాయకురాలు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు పరం చేస్తే ఊరుకునేది లేదని ఆమె తెలిపారు. జులై మాసం నుండి ఇప్పటి వరకూ రావలసినటువంటి జీతాలను పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని వినతులతో కూడిన వినతిపత్రాన్ని మండల విద్యాశాఖాధికారి కె. తులసి మల్లికార్జున నాయక్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరమ్మ, చెంచమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పలపాడు గ్రామంలో కుట్టుమిషన్ల పంపిణీ చేసిన సభాపతి డాక్టర్ కోడెల



నరసరావుపేట, ప్రజాపాలన : దేశంలో మరే ప్రభుత్వం చేయని విధంగా మహిళల అభివృద్ధి, సంక్షేమానికి ఈ ప్రభుత్వం కృషి చేస్తోందని సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. మండలం ఉప్పలపాడు గ్రామంలో 56మంది కాపు మహిళలకు కాపు కార్పోరేషన్ ద్వారా కుట్టుమిషన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గతంలో ఇళ్లలోనే మాట్లాడలేని మసహాళలు నేడు ప్రపంచ స్థాయి వేదికలపై మాట్లాడుతున్నారంటే దానికి కారణం సీఎం చంద్రబాబని అన్నారు. చంద్రబాబు కలలు కనట్లు రాష్ట్రంలో ప్రతి మహిళా 10వేలు సంపాదించాలన్నారు. మహిళలు స్వతంత్రంగా, గౌరవంగా బతకాలనే నేను పంచాయతీ రాజ్ మంత్రిగా ఉన్నప్పుడు సీఎం చంద్రబాబు సపోర్టుతో డ్వాక్రా తీసుకువచ్చామన్నారు. దాని ఫలితాలు నేడు విడిపోయిన రాష్ట్రంలో కూడా 90లక్షల మందికి పైగా డ్వాక్రా గ్రూపులలో ఉన్నారని చెప్పారు. రాష్ట్రంలో మహిళలకు చంద్రబాబు ఆకాశమే హద్దుగా అవకాశాలు ఇస్తున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రభాకర్, ఎంపీడీఓ శివప్రసాద్, పార్టీ నాయకులు శ్రీనివాసరావు, శివారెడ్డి, డ్వాక్రా మహిళలు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రజిని గెలుపుకోసం కృషి చేస్తాం నాదెండ్ల మండలం వైసిపి నాయకులు



చిలకలూరిపేట: (ప్రజా పాలన) వైసీపీ సమన్వయకర్త విడుదల రజని గెలుపు కోసం కృషి చేస్తామని నాదెండ్ల మండలం ఎండుగు పాలెం వైసిపి నాయకులు అన్నారు. బుధవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో రజిని హృదయపూర్వకంగా కలిశారు. ఆమె చేత దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి క్యాలెండర్ ను ఆవిష్కరింపజేశారు. ఆమె ఫోటో తో కూడిన మెమొంటో ను అందజేశారు. ఈ సందర్భంగా రజిని మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాజన్న రాజ్యం రాబోతుందని దానికోసం వైసిపి నాయకులు అంతా సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సినీరంగ నటులు మల్లాది శివన్నారాయణ, సూర బుచ్చయ్య,, బ్రహ్మం, రత్న కుమార్ తో పాటు పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## రైతుబజార్ ను సందర్శించిన యార్డ్ చైర్మన్



నందిగామ25అక్టోబర్.ప్రజా పాలన:నందిగామ రైతు బజార్ ని పరిశీలించిన యార్డ్ చైర్మ న్ చిరుమామిళ్ళ శ్రీనివాసరావు (బుజ్జి),ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విజయ వాడ నుండి తీసుకువచ్చిన కూరగాయలకు రవాణా ఖర్చులు,కూలీల ఖర్చులు కూడా వేయకుండా విజయవాడ ధరలకే విక్రయిస్తు న్నారని, దోసని విజయవాడ లో కంటే 2 రూ పాయలు తక్కువకే అమ్ముతున్నారని తెలి పారు.రైతుబజార్ ఈ.ఓ చంద్ర మౌళి మాట్లా డుతూ మిగతా వాటికంటే ఈ రైతు బజార్ అభివృద్ధిలో ముందంజలో ఉందన్నారు.వి నియోగదారులకి అన్నిరకాలుగా సహకరిస్తు న్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో విని యోగదారులు స్టాల్స్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్లకు గౌరవ వేతనం అమలు చేయాలి: రమేష్ బాబు



విజయవాడ,అక్టోబర్ 24:రేషన్ డీలర్ల కు తమిళనాడు, కేరళ రాష్ట్రాల తరహా గౌరవ వేతన విధానాన్ని అమలు చేయాలని ది ఈపాస్ ఆపరేటర్స్ (రేషన్ డీలర్ల) సంక్షేమ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు ఐ రమేష్ బాబు డిమాండ్ చేశారు. బుధవారం విడుదల చేయసిన ప్రకటనలో నలభై సంవత్సరాలుగా సరఫరా వ్యవస్థ నమ్ముకొని చాలీచాలని ఆదాయంతో అరకొరగా బ్రతుకుతున్న రేషన్ డీలర్లు అభద్రతా భావంతోజీవిస్తున్నారని తెలిపారు. మ్యాన్యు గా ఉన్న వ్యవస్థ నుండి ఈ పాస్ గా వృద్ధి చెందినా డీలర్ల జీవన ఆర్థిక విధానంలో ఏ మాత్రం మార్పు రాకపోగా, ఈ మధ్య వస్తున్న జీవో ల ఆధారంగా డీలర్లు అభద్రతాభావానికి గురవుతూ ప్రాణాలు కోల్పోయే పరిస్థితికి దిగజారుతున్నారు అని తెలిపారు. ప్రస్తుతం ఇస్తున్న కమిషన్ షాపుల్లో నిర్వహణకే భారమైన బ్రతుకులు ఉన్నారని ఇలాంటి పరిస్థితుల్లో జీవనోపాధి కల్పిస్తూ,మానవతా దృక్పథంతో ఆదుకోవాలని కోరారు.

## పేదలకు వరం చంద్రన్న బీమా



బాపట్ల(ప్రజాపాలన): నిరుపేద కుటుంబాలకు చంద్రన్న బీమా వరంలాంటిదని తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ షాక అన్నారు.బుధవారం పట్టణంలోని 1వ వార్డ్ రామకృష్ణ పురంలో షేక్ అల్లబక్షు గుండె పోటుతో మరణించడం జరిగినది. ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ఆదేశాలు మేరకు మట్టి ఖర్చులు నిమిత్తం అయిదు వేల రూపాయలను నామిని అయినటువంటి అతని భార్య షేక్ నాగూర్బికి అందచేశారు.మిగతా ఒక లక్ష తొంభై ఐదు వేల రూపాయలు బ్యాంక్ ఖాతాలో నెల రోజులలోపు జమ అవుతా .యన్నారు.ఆపదలో ఉన్న ప్రతి పేదవాడికి చంద్రన్న భీమా అందేలా సతీష్ ప్రభాకర్ చొరవతో చూస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో 1వ వార్డ్ ఇంచార్జ్ క్రోసూరి లక్ష్మణ్ రావు,బీమా మిత్రా విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు